# అక్కడా యిక్కడా ఒకే సుఖం!

మన్నెం శారద

సాయంత్రం ఆరు గంటలు దాటింది.

సారధి బస్టాపులో నిలబడ్డాడు.

అతను వెళ్ళాల్సిన బస్సులు ఒక్కొక్కటే వచ్చి వెళ్ళిపోతున్నాయి. అతను ఏ బస్సూ ఎక్కడానికి ప్రయత్నించటం లేదు. కారణం-బస్సులు రద్దీగా వుండటం కాదు-అతనికో గమ్యం లేకపోవటం అంతకంటే కాదు.

ఇంటికి చేరాలనే వుత్సాహం అతనికి లేకపోవటమే! అలాగని అతను బ్రహ్మచారికూడ కాదు!

సరిగ్గా సంవత్సరంన్నర క్రితం అతనికి ఘనంగా ఓ అందమైన గ్రాడ్యుయేటు అమ్మాయితో పెళ్ళయింది.

ఆ అందాల భరిణె పేరు రూప!

పెళ్ళి చూపులనాడు రూప రూపలావణ్యాలు చూసి ముగ్ధుడయిన సారధి తన జీవితాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో వూహించుకుని మురిసిపోయేడు.

రూపకి తూనీగలాంటి నడుం, లేడికళ్ళలాంటి అందమయిన కాటుకకళ్ళు, రాయంచలాంటి రంగు, నెమలి నృత్యం లాంటినడక-ఇలా ప్రకృతిలో వున్న ప్రతి జంతువులోని ఓ అందం ఆమెలో తొంగి చూస్తూ సారధిని మైమరిపించేయి.

సారధికి కొన్ని ఆశలు, ఆదర్శాలూ వున్నాయి.

మనిషి-అందులో మగవాడు సుఖంగా హాయిగా బ్రతకాలంటే ప్రశాంతమైన చక్కటి యిల్లు-చిరునవ్వులు చిందించే అందమైన భార్య వుండాలని అతని నమ్మకం.

మగవాడు పగలంతా ఎక్కడెక్కడో కష్టపడి వస్తాడు. రోజంతా అతను పడిన శ్రమని, చికాకును మరపిస్తూ, గాలి వెలుతురు, నీడనిచ్చే చక్కని చెట్లున్న ఓ కుటీరం లాంటి యింటిలో వెన్నెల తునక లాంటి భార్యామణి కళ్ళలోకి చూస్తూ సుఖంగా గడపాలన్నది అతని ఆకాంక్ష!

సరిగ్గా అతని వూహాలకి తగిన యిల్లుకాస్త అద్దె ఎక్కువయినా తటపటాయించకుండా తీసేసుకున్నాడు. సారధి అట్టే కష్టపడకుండా ఇల్లుగలవాళ్ళే ఇంటిచుట్టూ చక్కని తోటని పెంచేరు. సరిగ్గా అతని పోర్షన్ ముందున్న గుల్‌మొహార్ చెట్టునిచూసి అతనికి ప్రాణం లేచి వచ్చింది. ఓ కొమ్మ ముందుకి వంగి సరిగ్గా అతని బెడ్‌రూమ్ కిటికీ దగ్గరగా రావటం అతనికెంతో సంతోషాన్ని కల్గించింది. గోరింటాకు పెట్టుకున్న ఓ ఆడపిల్ల అందమైన చేయి ముందుకు చాచి ప్రేమభిక్ష కోరుతున్నట్లు భ్రమపడ్డాడు సారధి పూలునిండిన ఆ కొమ్మని చూసి.

రూపతో తన సంసార జీవితాన్ని మధురంగా వూహించుకుంటూ భార్యని పంపమని మామగారికి టెలిగ్రాం యిచ్చేడు.

అతను కలలుకన్న క్షణాలు ఎదురుగా నిలిచేయి!

మొదటినెల అతనూహించినంత గొప్పగా లేకపోయినా బాగానే నడచిపోయింది సారధికి.

దానికి కారణం వాళ్ళిద్దరి మధ్యా ఇంకా పూర్తిగా వీడిపోని క్రొత్తదనం! రూపఅసలు మాట్లాడదు! సారధి అడిగే ప్రశ్నలకి 'ఊ' 'ఆ' అంటూ పొడిజవాబులిస్తుంది. సాధ్యమైనంత వరకు తల ఆడించి తప్పుకొంటుంది. సారధికి ఇది అసంతృప్తిగానే వుంది.

ఎంత అందమైన ముఖమైనా చిరునవ్వు తొంగిచూడని భార్యని చూస్తే చిరాకే కల్గుతుంది సారధికి.

సారధి ఆరునెలలు ఓపిక పట్టేడు.

తగినంత చనువు ఇచ్చేడు!

తోచిన కానుకలు కొనిచ్చేడు!

సినిమాలకి షికార్లకి తిప్పేడు!

రూపలో క్రమేణా మార్పొచ్చింది. మౌనాన్ని వదిలేసింది.

కాని....ఆ మార్పు సారధి కోరుకున్నది మాత్రం కాదు. సారధి ఆశించినది అంతకంటే కాదు. వూహించినది అసలేకాదు,

రూప నోరు విప్పటమే మాట్లాడటంతో కాక పోట్లాటతో ప్రారంభించింది.

సన్నని కనుబొమలు ఎప్పుడూ ముడిపడి చికాకుని సూచించేయి!


విశాలమైన కళ్ళు ఎల్లవేళలా ఎర్రగా వుండి కోపాన్ని ప్రదర్శించేయి! కాళ్ళు రూదిస్తూ, భూమిని తన్ని తన అహంభావాన్ని ప్రకటిస్తూ నడిచేది!

సారధికిప్పుడు ఆమెలో గుడ్లగూబ, ముళ్ళపంది, అంబోతు,- యిత్యాది జంతువుల లక్షణాలు కన్పిస్తున్నాయి.

సారధి ఇంటికి రాగానే తగాదాకి ఏదో కారణం వెదుకుతుంది రూప. అతను తెచ్చిన ప్రతివస్తువుకి పేర్లుపెట్టి చులకనగా మాట్లాడుతుంది.

"ఈ మల్లెపూలు ఎక్కడ దొరికేయి మీకు? వాసన లేపూ పాడూ లేవు! మీ ముఖంచూసి

ఆఫీసువదలగానే బస్ కేచ్‌చేసి జ్యోతి యింట్లో వాలతాడు ఆ తర్వాత సినిమాలో షికార్లో, కబుర్లో-యిద్దరూ నిర్ణయించుకొని కాలక్షేపం చేస్తారు. ఒక్కొక్కసారి భోజనంకూడా అక్కడేచేసి యింటికి వెళ్తాడు. క్రొత్తలో రూప నానాగొడవ చేసేది! కాని సారధి నిర్లక్ష్యం ఆమెని భయపెట్టింది.



ఇచ్చుంటాడు ఎవడో!" అని తీసిపారేసేది.

అతను ఎన్. టి. రామారావు సినిమాకి టిక్కెట్లు తెస్తే నాగేశ్వరరావు సినిమాకయితే తప్పరానని తిప్పికొట్టేది

అతను పార్కుకంటే బిర్లామందిర్‌కని మొండికేసేది! అతనెప్పుడయినా సరదాకో చీర తెస్తే ఆ చీరని విప్పి, లాగి, పీకి ఎక్కడో ఓ చిల్లుందనో, దాని బోర్డర్ బాగోలేదనో ఖరీదు తక్కువనో తిరగ్గొట్టేది.

సారధి ఆశలన్నీ చూస్తుండగానే అడియాసలయ్యేయి!

అతని కలలన్నీ పేకమేడల్లా కూలిపోయేయి!

ఆఫీసులో అలసి సొలసి వచ్చిన భర్తకి కాసిని కాఫీనీళ్ళు యివ్వక పోగా ఆలస్యానికి అనేకకారణాలు వెదకి, లేనిపోనివి వూహించి, ఏడ్చి, రాగాలు తీసి ఇల్లంతా ఓ కాలిక్కి తెచ్చేది.

ఓసారి అతని ఆఫీసులో పనిచేసే రాధ




సాహితీలోకానికి

# వంశీ

సమర్పించే

ఆణిముత్యాలు !

| | | |
|---|---|---|
| 1. | తృణకంకణం | రూ, పై |
| | -ఆచార్య రాయప్రోలు | 8-00 |
| 2. | రాయప్రోలువారి సాహిత్య సౌందర్య దర్శనం | 8-00 |
| 3. | మన పట్టాభి డా॥ రావూరు | 10-00 |
| 4. | కృషశాస్త్రి జ్ఞాపకాలు | 2-00 |
| 5. | బాపురెడ్డి సాహితీ సమాలోచనం | |
| | -కప్రా కార్తికేయశర్మ | 8-00 |
| 6. | సుషుప్తినుంచి మేలుకో | |
| | -శారదా అశోకవర్ధన్ | 6-00 |
| 7. | భావరాగిణి-శారదా అశోకవర్ధన్ | 6-00 |
| 8. | ఉప్పెన (తుఫానుపై ప్రఖ్యాత కవుల కవితలు | 5-00 |
| 9. | కృష్ణమూర్తి మధుర గీతాలు | 3-00 |
| 10. | ఆదర్శ దంపతులు-పుల్లయ్య-శాంతకుమారి (40 ఫొటోలతోసహా) | 10-00 |
| 11. | కారణ జన్ములు కృష్ణశాస్త్రి, ఘంటసాల | 5-00 |
| 12. | నాట్యశిల్పి-కోకా రాఘవరావు | 10-00 |

కాపీలు దొరకుచోటు :

వంశీ ఆర్ట్స్ థియేటర్స్. నల్లకుంట, హైదరాబాదు-44.

వంశీ ఆర్ట్స్. 317/85. 18 మైన్, మాగాదిచోర్డ్ రోడ్, విజయనగర్, బెంగుళూరు.

వంశీ ఆర్ట్స్. 5-10-29, కిషన్‌పూర, హనుమకొండ.

వంశీ ఆర్ట్స్, జనగామ్.

దేశీ బుక్ హౌస్, నారాయణగూడ, హైదరాబాదు.

నవయుగ బుక్ హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాదు.

న్యూ స్టూడెంట్స్ బుక్ హౌస్, ఏలూరు రోడ్, విజయవాడ.


సారధి ఇంటివేపు ఏదో పనుండి వచ్చి సారధి ఇంటికి కూడ వచ్చింది.

సారధికి గుండె పగిలింది.

భార్యచేసే భరత నాట్యం తలుచుకుని వణికి పోయేడు. అయినా రాధ వచ్చేసింది. మర్యాద చెయ్యక తప్పదు!

"రండి! రండి!" అన్నాడు ధైర్యం తెచ్చుకుని మర్యాదగా.

"రూపా, ఈవిడ నా కొలీగ్. మా ఆఫీసే! పేరు రాధ" భయం భయంగా పరిచయం చేసేడు.

రూప రాధని ఓసారి ఎగాదిగా చూసింది. ఆ వెంటనే వంటగదిలోకి వెళ్ళిపోయింది. రాధ అయోమయంగా చూసింది.

జవాబుగా సారధి ఓ వెకిలినవ్వు నవ్వి భార్యని వెంబడించేడు.

"రూపా, ఆవిడకో కప్పు టీ....వదులే.... కాస్త మంచినీళ్ళు.... పోన్లే....కాస్త మాట్లాడు" అన్నాడు భయంగా.

రూప రూపం మారిపోయింది. కళ్ళెర్రజేసి పళ్ళన్నీ బిగబెట్టి "బయట ఏడుస్తున్న ఏడుపు చాలదూ! ఇళ్ళకు కూడ ఎందుకీ సంత!" అంది తీవ్రంగా.

అంతే సారధి ఫుట్‌బాల్‌లా ఎగిరి వరండాలో కొచ్చేసేడు. రాధ అక్కడ లేదు.

చాలరోజులు సారధి ఆఫీసులో రాధ ముఖం చూడలేక పోయేడు.

* * *

ఆలోచనల్నుండి తేరుకుని సారధి చుట్టూ చూసేడు.

కార్పొరేషన్ వారి స్ట్రీట్‌లైట్లు కాంతివంతంగా వున్నాయి. టైము తొమ్మది గంటలు దాటింది.

ఇక ఇల్లు చేరక తప్పదని అప్పుడే వచ్చిన బస్సు ఎక్కేసేడు సారధి!

ఇల్లు దగ్గరవుతున్నదనుకుంటుంటే అతని గుండె స్పీడు పెరుగుతున్నది.

"ఏమండీ!" ఆ పిలుపుకి సారధి వెనక్కి తిరిగి చూసేడు.

ఓ అందమైన తటిల్లత లాంటి అమ్మాయి అతని వైపు చిరునవ్వుతో చూస్తోంది.

"ఈ పర్సు మీదేనా? క్రిందపడింది"

"సారీ! నాదే!" అందుకున్నాడు.

"థాంక్స్‌కూడ చెప్పలేదు" ఆ అమ్మాయి మాటల్లో నిష్ఠూరం ధ్వనించింది.

"థాంక్స్! కాని అందులోవున్నది ముప్పావలే! అన్నాడు సారధి నవ్వుతూ.

"యూ సిల్లీ! బాగా మాట్లాడుతారు" ఆ అమ్మాయి నవ్వింది.

సారధి స్టాప్‌వచ్చింది. బస్ దిగేడు. ఆ అమ్మాయికూడ బస్ దిగింది.

"మీరుకూడ యిక్కడేనా వుండటం!" సారధి ఆశ్చర్యంగా అడిగేడు.

"అవును. శివాలయం ప్రక్కన మా యిల్లు! మీరు?" అందామె.


ఇంజనీర్లు, డాక్టర్లు కాదలుచుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు

## శుభవార్త!

త్వరపడండి! త్వరపడండి!

ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో ఇంజనీరింగ్, యం. బి బి. యస్. ప్రవేశ పరీక్షలకు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లచే అత్యుత్తమమైన శిక్షణకు ఆంధ్ర ప్రదేశ్‌లో పేరెన్నికగన్న

## సమతా స్టడీ సర్కిల్

రామ్‌కోటి చౌరస్తా, హైదరాబాదు-1 లో చేరి విజయాన్ని చేపట్టండి.

మే 1వ తేదీనుండి క్లాసులు ప్రారంభం.

(కొద్ది సీట్లు మాత్రమే కలవు)




### తెల్లచీర!

బట్టలషాపులో రకరకాలచీరలు చూస్తోంది సరళ. ఆమెకు ఏవీ నచ్చడంలేదు.

అదుగో.... ఆ షోకేస్‌లో వున్న తెల్లచీర ఇవ్వండి'' అంది సరళ.

''అదిమీకు నప్పదు మాడమ్.... ఈ ఎరుపు బ్లూ కలిసిన చీర తీసుకోండి. మీకు బావుంటుంది'' అన్నాడు షాపువాడు

సరళ ఇష్టపడలేదు.

"మీరు సందేహిస్తున్నారు గనక చెబుతున్నా. రెండుసార్లు ఉతికితే, ఇదీ తెల్లచీరే అవుతుంది' అన్నాడు షాపువాడు.

టి శివప్రసాద్ (హైద్రాబాద్)



సంగతి

అన్నారావు. చిన్నారావు పూటుగా తాగే శారు

"ఒరేయ్! ఆకాశంలోకి టార్చి లైటు వేస్తాను ఆ వెలుగు పట్టుకుని ఆకాశం మీదకి వెళ్ళగలవా" అన్నాడు అన్నారావు.

"వర్లే నీ సంగతి నాకు తెలీదేటి! సగం దూరం వెళ్ళాక లైటార్పేస్తావు" అన్నాడు చిన్నారావు.

—జా. జి. సంగరాజు (కర్నూలు)

"జాన్సన్ స్ట్రీట్ థర్డ్‌లేన్!" అన్నాడు సారధి.

"రండి, మాయింటికి వెడదాం!" అంది.

"ఇప్పుడెందుకు లెండి. మరోసారి వస్తాను" అన్నాడు సారథి మొగమాటంగా.

"ఫర్వాలేదు"

సారధికి వెళ్ళాలనేవుంది. ఇంకా స్నేహ బయటగడపగల్గటమే అతని లక్ష్యం. ఇంకేం చెప్పకుండా అనుసరించేడు.

ఆమె యింటితాళం తీస్తుంటే ఆశ్చర్యంగా అడిగేడు. "మీరొక్కరేనా వుండటం!"

"అవును. నేనిక్కడ డాన్సు స్కూల్లో టీచర్‌గా చేస్తున్నాను. మా పేరెంట్సు మద్రాసులో వుంటారు!"

ఆమె సారధిని కూర్చోబెట్టి లోపలికి వెళ్ళింది.

సారధి యిల్లు పరిశీలిస్తూ కూర్చున్నాడు. అందమైన ఫర్నీచర్‌తో ముచ్చటగావున్న ఆ యిల్లు చూస్తుంటే ఆమెకు ఆర్థికమైన యిబ్బందులు లేవని సారధికి అర్థమయింది.

సారధికి స్వర్గంలో అడుగు పెట్టినట్లుంది.

అంతలో ఆమె కాఫీతీసికొచ్చి ఓకప్పు సారధికి అందించింది.

"ఇంతకీ మీపేరు చెప్పనేలేదు!" అంది ఆమె నవ్వుతూ. సారధి తనపేరుచెప్పి ఆమె పేరు అడిగేడు.

"జ్యోతి" నవ్వింది.

సారధికి జ్యోతినిచూస్తే చాలాఆనందంగా వుంది. ఇలాంటమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటే! తను దురదృష్టవంతుడు! అంతాజరిగిపోయింది.


మూడేళ్ళలో ముప్పైఏళ్ళ ప్రగతి!

ఇంజనీరింగ్ & మెడికల్ ఎంట్రన్స్

ఇంజనీరింగ్ ఎంట్రన్స్‌లో

1980 లో
122 సీట్లు

1978 లో
52 మందికి
15 సీట్లు

1979 లో రాష్ట్రంలో
ప్రథమ స్థానం మొదటి 50 లో
5 రాంకులు
124 మందికి 41 సీట్లు

ప్రత్యేకత:-
ఎంట్రన్స్ పుస్తకములు
వ్రాసి విశేషానుభవము
గల అధ్యాపకులచే శిక్షణ!

1980
మెడికల్ ఎంట్రన్స్‌లో
రాష్ట్రంలో
7వ స్థానం

విజ్ఞాన ట్యుటోరియల్స్

బ్రాడీపేట గుంటూరు ఫోన్ 24906

1981 ఇంజనీరింగ్ - మెడికల్
ఎంట్రన్స్ కోచింగ్‌కు
రిజిష్ట్రేషన్‌లు ప్రారంభం: 2-4-81

-పరిమితమయిన
హాస్టలు వసతి కలదు.

L. RATHAIAH
MSc, M.Ed DJ
DIRECTOR

సారధి వెళ్ళటానికి లేచేడు.

"అప్పుడప్పుడు వస్తుండండి" జ్యోతి గుమ్మందగ్గరకొచ్చి వీడ్కోలిస్తూ అంది.

* * *

సారధి యిప్పుడు బిస్టాండుల్లో. పడిగాపులు పడటంలేదు. ఆఫీసులో వుంటాడన్న మాటేకాని అయిదు ఎప్పుడవుతుందా అని ఎదురుచూస్తుంటాడు.

అతని కళ్ళలో క్రొత్తతళుకులు, మనిషిలో వుత్సాహం తొంగిచూస్తున్నాయి.

ఆఫీసువదలగానే బిస్కేబ్‌చేసి జ్యోతి యింట్లో వాలతాడు. ఆతర్వాత సినిమాలో షికార్లో, కబుర్లో—యిద్దరూ నిర్ణయించుకొని కాలక్షేపంచేస్తారు. ఒక్కొక్కసారి భోజనం కూడా అక్కడేచేసి యింటికి వెళ్తాడు. క్రొత్తలో రూప నానాగొడవచేసేది! కాని సారధి నిర్లక్ష్యం ఆమెని భయపెట్టింది

అతను తనచేతిలోంచి జారిపోతున్నాడన్న భయం ఆమెని కలవరపెట్టింది. నోటితోనే మనుషుల్ని లొంగదీసుకోగలమన్న ఆమె మనస్తత్వానికి అతన్నెలా లోబరుచుకోవాలో అర్థంకాలేదు.

సారధి కిప్పుడు రూపని మార్చాలన్న ఆసక్తికాని, రూప గురించి ఆలోచించే తీరిక గాని లేనేలేవు!

అతని కలలనిండా జ్యోతి!

అతని కళ్ళనిండా జ్యోతి!

అతనే జ్యోతి! జ్యోతే అతను!

ఎలాంటి అభ్యంతరాలు పెట్టకుండా—ఎలాంటి అడ్డులు చెప్పకుండా అతని కిష్టమైనట్లు నడుచుకునే జ్యోతి అంటే అతనికి చెప్పలేని మక్కువ!

జ్యోతి ఒప్పుకుంటే.........?

ఆమెని తనదానిగా చేసుకోవాలని అతని ఆశ! కాని....జ్యోతి రెండోపెళ్ళికి ఒప్పుకుంటుందా?

ఒప్పుకున్నా రూపకి డైవోర్సు యివ్వమంటుందేమో!



## హెచ్చరిక

తుఫాను హెచ్చరిక.

'బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మచిలీపట్నానికి 75 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై వుంది. దీని ప్రభావంవల్ల రాగల 48 గంటల్లో గంటకు వందకిలోమీటర్ల వేగంతో గాలి, వర్షం రావచ్చు. తీరప్రాంతాలలో జాలర్లకు హెచ్చరిక. జాలర్లు సముద్రంలోకి వెళ్ళక్కర్లేదు. చేపలే వడ్డుకువస్తాయి'

-వి. హెచ్. ఎస్, ఎమ్ (హైద్రాబాద్)

రూపంటే తనకిష్టంలేదు. కాని డైవోర్సంటే మాటలుకాదు. రూప ఒప్పుకోకపోతే ....చాలకష్టం! పైగా పెద్దవాళ్లు వూరుకోరు!

పెళ్ళి సంగతెందుకు? జరిగినంతకాలం జరుగుతుంది. సారధి ఆలోచించి ఆలోచించి విసిగిపోయాడు! కాని అతననుకున్నట్లు జ్యోతి పెళ్ళివిషయం అడుగలేదు. కాని యిరవై నాలుగ్గంటలూ అతన్ని తనతో కట్టిపడేసింది,

సారధికి మొదట్లో యిదిబాగానేవుంది.

ఇంటికివెళ్తానని అతను లేచినప్పుడల్లా చూపులతో, చేతలతో అతన్ని మైమరపించి మళ్ళీ ఆప్రసక్తి రానివ్వకుండా జాగ్రత్త పడింది.

జీతాలరోజున డైరక్టుగా సారధి ఆఫీసు కొచ్చేసేది జ్యోతి. అక్కడనుండి షాపింగులు సినిమాలు, హోటళ్లు! ఆరోజే అతని జేబు ఖాళీఅయ్యేది.

సారధికి యిదికొంత నిరుత్సాహం కల్గించినా—జ్యోతి ప్రక్కనలభించే ఆనందంతో పోలిస్తే పెద్దగాబాధకలిగేదికాదు

సారధి బ్యాంక్ బ్యాలన్సు కాస్తకాస్త కరిగిపోతున్నది. ఎంత అణచుకున్నా అతనిలో వుప్పెనలా అసంతృప్తి పెరుగుతోంది. డబ్బు కొరతపడుతూన్నకొలది జ్యోతి జ్యోతిలా మండిపడటం మొదలెట్టింది. విసుగు చూపిస్తోంది. నిర్లక్ష్యం ప్రకటిస్తోంది.

సారధిని పనికిరానివాడిలా తీసిపారేసి మాట్లాడుతోంది. ఎంతగొప్ప సినిమాఅయినా


ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, [illegible]
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిలు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ...... విజయవాడ-2.

మెడికల్, ఇంజనీరింగ్
ఎంట్రన్స్ పరీక్షల శిక్షణ
సీట్లు ముందుగా రిజర్వు చేసుకోవచ్చు!
హాస్టల్ వసతి కూడా కలదు.
ఏప్రియల్ చివరివరకు గడువు.
వివరాలకు వెంటనే కార్డు వ్రాయండి.
శాంతా కాలేజి
బ్రాడీపేట, గుంటూరు-2
పి. శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్.


నూతన యవ్వనం పొందండి. సంతానవంతులుకండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి!
హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము: అంగము చిన్నదగుట. అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స, పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖ లాడ్జినందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.
డా. డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్
సెక్సు అండ్ స్కిన్ స్పెషలిస్టు పార్కురోడ్, గుడివాడ-521301, ఫోన్సు: 522, 540



## పుల్లి

పుల్లారావుని అగ్గిపెట్టె అడిగాడు ఎల్లారావు.

ఎన్ని పుల్లలు వెలిగించినా అతని చుట్ట మాత్రం అంటుకోవడంలేదు. విసుగెత్తిపోయింది పుల్లారావుకి.

"ఏమయ్యా! నువ్వు వెలిగిస్తున్నది చుట్టా లేక అగ్గిపెట్టా?" కోపంగా అడిగాడు పుల్లారావు.

డా॥ శి. సింగరాజు (కర్నూలు)

ఎన్నిరంగులున్నా పదిహేను రోజుల్వ్వగానే బయటకిరావాలి! తప్పదు!

సారధి గతి అంతేఅయ్యింది.

ఏ ఆనందం మృగ్యమయి, ఏ ఆశలు అడియాశలయి, ఏ కోరికలు తీరక—వెదుక్కుంటూ జ్యోతి నీడలో తిరుగాడేడో. అదికూడ ఎండమావయి అతన్ని వెక్కిరించింది.

రూప అతను తాళికట్టిన భార్య!

అయినా ఆమె భర్త సుఖంకోసం ఆలోచించలేదు. తన ధోరణిలోనే ఆలోచించి సంసారాన్ని దుస్స్వప్నంచేసింది. అతన్ని తరిమి తరిమి కొట్టింది! మానసికంగా దూరంచేసింది.

జ్యోతి కట్టుకున్న భార్య కాదు!

ప్రేమతో ఆకట్టుకుని తనని గుడ్డిగా తనవేపు నడిపించింది. స్వర్గలోకాల్లో తిప్పింది. బాహ్యప్రపంచాన్ని విస్మరించేటట్లుచేసింది.

చివరకు.........తప్పుచేసినా ఒప్పుచేసినా తనకి మిగిలిందేమిటి? కానిపనిచేసినా తను దాపుకుందేమిటి?

అశాంతి! ఆవేదన! క్షోభ!

సారధి ఒంటరిగా చెట్టుక్రింద కూర్చున్నాడు. ఇంకా సేపటికయినా అతను యిల్లు చేరకతప్పదు! వెళ్ళితీరాలి! అది ఎక్కడికి?

ఏ యింటికి?

రూప దగ్గరికా? జ్యోతి యింటికా?

అగ్గి ఏవిధంగా రాజేసినా అంటుకునే తీరుతుంది.

ఒకటి బడబాగ్నయితే మరొకటి దావాగ్ని కావచ్చు!

రూప పశ్చాత్తాపంచెంది మారిపోతుందని తనకి ఆశలేదు! జ్యోతికి తనకోసం తన అలవాట్లు మార్చుకోవాలన్న సిద్ధాంతంలేదు!

ఎక్కడయినా తనకి లభించేది ఒకేసుఖం-ఒకే ఆనందం అయినప్పుడు తన అడుగు ఎటు వెయ్యాలి?

సారధి లేచినిల్చున్నాడు!

అగమ్యంగా నడుస్తున్నా అతని అడుగులు రూప యింటివేపే పడ్డాయి ❀

FOR
PHILIPS
TRANSISTORS • RADIOS
RECORD PLAYERS • STEREOS
RHYTHM CENTRE
OPP. TAJMAHAL HOTEL
ABID ROAD HYDERABAD
PHONE: 37257
B.A.P

నూతన యవ్వనం పొందండి



సెక్సు వ్యాధులను నివారించుటలో ప్రఖ్యాతి గాంచిన సెక్సు వైద్యులు. జీవితసుఖము లేనివారు. నరముల బలహీనత, ధాతు బలహీనత, సర్వవిధముల శక్తిని వృద్ధి చేయుటకు శక్తివంతులుగా, యవ్వన సంతోషములతో ఆనందమనుభవించండి. అనేక విధములుగా సాధారణ చికిత్స వలన ప్రయోజనము లేక విసుగు చెందినవారు సర్వ విధముల సుఖము పూర్తిగా పొందియున్నారు. మీరు నిరుత్సాహముగా చాలాకాలమునుండి బాధపడుతున్నట్లయితే మాతో సంప్రదించండి దీర్ఘ రోగములకు, చర్మ వ్యాధులకు చికిత్స పొందవచ్చును. సెక్సు బలహీనతలకు జయప్రదముగా చికిత్స చేయునని ప్రసిద్ధి పొందియున్న ప్రధాన వైద్యులు

కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు LIMS

మహంకాళీ వీధి, సికింద్రాబాద్. (మహంకాళీ పోలీస్ స్టేషన్ వెనుక)

సంప్రదించు సమయం: ఉదయం 8 నుండి 12 వరకు
పగలు 3 నుండి 7 వరకు

సలహాఫీజు రు. 8 లు. మందుల చార్జీలు ప్రత్యేకం.

నోట్: ప్రతినెల, 4-5 తేదీలలో విశాఖపట్నం, హోటల్ ఊటి, దాబాగార్డెన్సు ఫోన్: 62498
ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకే